
సారపాక: బీఆర్ఎస్‌లో చేరిన వారితో రేగా కాంతారావు


మణుగూరు టౌన్: పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న రేగా

# 'రేగా'దే గెలుపు..!

సారపాక, నవంబర్ 23: పినపాకలో రేగా కాంతారావుదే గెలుపని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నుంచి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని, టీడీపీ నాయకులు మద్దతు తెలుపుతున్నారని చెబుతున్నారు. ఇంటింటి ప్రచారం సాగిస్తున్న తమకు.. సీఎం కేసీఆర్‌పై అభిమానం, రేగా కాంతారావుపై ఆదరణ కనిపిస్తున్నదని చెప్పారు. పినపాకలో బీఆర్ఎస్ విజయం తథ్యమని ఈ పరిణామాలు-ప్రజాదరణ స్పష్టం చేస్తున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిక**

కాంగ్రెస్ యువజన నాయకులు గురువారం రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కోమటిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, బత్తుల రాజేష్, టి.మోహనరావు, సిరికొండ నరేష్, సామా సందీప్‌రెడ్డి, మాసిరెడ్డి హరీష్‌రెడ్డి, కొండ ప్రేమ్‌గౌడ్ ఉన్నారు. సారపాక మసీద్ ఏరియాకు చెందిన 30 మంది యువకులు గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. నాయకుడు షేక్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్: మణుగూరు మున్సిపల్ పరిధిలోని శివలింగాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 60 కుటుంబాల వారు గురువారం రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

**టీడీపీ నాయకుల మద్దతు**

సారపాక, నవంబర్ 23: బూర్గంపహాడ్ మండలంలోని టీడీపీ నాయకులు గురువారం రేగా కాంతారావును మణుగూరు పార్టీ కార్యాలయంలో కలిసి మద్దతు తెలిపారు. ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. బత్తుల నాగేశ్వరరావు, కర్రి వెంకటేశ్వరరావు, కుందేటి శ్రీనివాసరావు, కాకర్ల రామచంద్రమౌళి, గణపతి సత్యనారాయణ, కర్రి నరేష్, మాలోత్ విష్ణు, మాలోత్ రాజేష్, యాకూబ్‌ఖాన్, బత్తిని ఫణీంద్ర, పోట్రు ఏసుబాబు, కొంగర జయచంద్ర(జై), కరి ప్రశాంత్ పాల్గొన్నారు.

**ఇంటింటి ప్రచారం**

సారపాక, నవంబర్ 23: సారపాకలోని వివిధ ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులు-ప్రజాప్రతినిధులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిక్కసాని శ్రీనివాసరావు, గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీష్, కొనకంచి శ్రీను, ఎల్లంకి లలిత, బెజ్జంకి కనకాచారి, సానికొమ్ము శంకర్‌రెడ్డి, బాలి శ్రీహరి, గుల్‌మహ్మద్, ఖాదర్, ఆంజనేయులు, తుపాకుల రవికుమార్, బానోతు శ్రీను, కోటమర్తి వెంకటేశ్వర్లు, రామారావు, సోము లక్ష్మిచైతన్యరెడ్డి, పూర్ణ పాల్గొన్నారు.

బూర్గంపహాడ్, నవంబర్ 23: మండలంలోని కృష్ణసాగర్ పంచాయతీ గంగరాజు గుంపులో బీఆర్ఎస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గోపిరెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆళ్ళపల్లి, నవంబర్ 23: మండలంలోని రాయిగూడెం, ఆళ్ళపల్లి, మర్కోడు గ్రామాల్లో నాయకులు-ప్రజాప్రతినిధులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొండ్రు మంజుభార్గవి, రామయ్య, వెంకటేశ్వర్లు, శంకర్‌బాబు, నరసింహారావు, వెంకటనారాయణ, ప్రేమకళ, నిర్మల, నర్సింహారావు, నరసింహారావు, బాబా, రాంబాబు, హఫీజ్, వెంకటేష్, సతీష్, ఆదాయం, ఆరిఫ్, కిషోర్‌బాబు, భద్రం, ప్రసాద్, రవికుమార్, ఖయ్యూం, ప్రవీణ్, నరేష్, సమ్మయ్య, సాంబయ్య, సుధాకర్, బాబు, సాయన్న, రవి, సత్యం పాల్గొన్నారు.

కరకగూడెం, నవంబర్ 23: మండలంలోని సీతారాంపురంలో నాయకులు-ప్రజాప్రతినిధులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఊకే రామనాథం, సోంద్‌పాషా, పోగు వెంకటేశ్వర్లు, రాము పాల్గొన్నారు.

పినపాక, నవంబర్ 23: మండలంలోని జానంపేటలో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భద్రయ్య, బుల్లిబాబు, సురేందర్, కామేశ్వరరావు, మహేష్ పాల్గొన్నారు.


**నేడు రేగా రోడ్ షో**

సారపాక, నవంబర్ 23: బూర్గంపహాడ్ మండలంలో శుక్రవారం బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు రోడ్ షో నిర్వహిస్తారని, కార్నర్ మీటింగుల్లో మాట్లాడతారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.


సారపాక: మసీద్ ఏరియాలో పార్టీలో చేరిన వారితో నాయకులు


సారపాక: రేగాకు మద్దతు తెలుపుతున్న టీడీపీ నాయకులు


ఆళ్ళపల్లి: రాయిగూడెంలో ప్రచారం


కరకగూడెం: సీతారాంపురంలో ఇంటింటి ప్రచారం


బూర్గంపహాడ్: కృష్ణసాగర్‌లో నాయకుల ప్రచారం


పినపాక: జానంపేటలో ప్రచారం

## వనమా గెలుపునకు కృషి చేయాలి


ఎన్నిల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 23 : ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోసం కృషి చేయాలని, శక్తివంచన లేకుండా ప్రచారం నిర్వహించాలని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. గురువారం మున్సిపాలిటీలోని 14వ వార్డులో పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేసుకుంటూ ముందుకుపోవాలని సూచించారు. వార్డు కౌన్సిలర్ అఫ్జలున్నీషా బేగం, బీఆర్ఎస్ పినపాక నియోజకవర్గ ఇన్‌చార్జి కోనేరు సత్యనారాయణ(చిన్ని), ఎంఎ రజాక్, బీమా శ్రీధర్, రహమాన్, తిరుపతిరావు పాల్గొన్నారు.

## మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం

పాల్వంచ, నవంబర్ 23 : పట్టణంలోని 14వ వార్డులోని బాబూజీనగర్‌లో గురువారం మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్రను వారు సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మున్నూరుకాపులకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. వనమాకు మద్దతు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో కోటేశ్వరరావు, సత్యం, పెంటయ్య, దాసరి రాహుల్, ఎడవల్లి నవీన్‌కుమార్, బీమా శ్రీధర్, ఎన్‌పీ నాయుడు, మల్లేష్‌నాయుడు పాల్గొన్నారు.

## అమ్ముడుపోయినోళ్లకు ప్రజలు బుద్ధి చెబుతారు

ఇల్లెందు, నవంబర్ 23: బీఆర్ఎస్ పార్టీ సామాన్యులకు గౌరవమిచ్చి ఉన్నత స్థాయికి తీసుకెళ్తే ఎన్నికల సమయంలో అమ్ముడు పోయారని, అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు మడత వెంకట్‌గౌడ్ హెచ్చరించారు. గురువారం పట్టణంలోని 19, 20, 21వ, వార్డులో ఎమ్మెల్యే హరిప్రియ గెలుపును కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం పెట్టిన చెతికి సున్నం పెట్టిన చందంగా కొంత మంది కౌన్సిలర్‌లు పార్టీని మోసం చేశారన్నారు. ఇప్పటికైనా తమ తప్పు తెలుసుకొని తిరిగి రావాలని కోరారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి హరిప్రియను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొండపల్లి సరిత, నాయకులు కోటయ్య, రవి నాయక్, కోటేశ్వరరావు, నారాయణ, రవిశంకర్, పగడాల చందు, మురళి, సుమన్, మధు, మునాఫ్, కమల్ కోరి, భరత్, రమేశ్ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

టేకులపల్లి, నవంబర్ 23: పురుగుల మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందతూ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో గురువారం చోటు చేసుకున్నది. ఎస్సై గన్‌రెడ్డి రమణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తొమ్మిదో మైలుతండా గ్రామానికి చెందిన గుగులోత్ నవీన(30) ఈ నెల 18వ తేదీ రాత్రి మద్యం తాగి ఇంటికొచ్చాడు భార్యతో గొడవపడి క్షణికావేశంలో పురుగు మందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.చికిత్స పొందుతు గురువారం ఉదయం మృతిచెందాడు. మృతుడి భార్య కల్యాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

## ఎయిడ్స్‌కు నివారణ ఒక్కటే మార్గం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ పోలారపు పద్మ

ఇల్లెందు రూరల్, నవంబర్ 30: ఎయిడ్స్‌కు మందులేదని నివారణ ఒక్కటే మార్గమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోలారపు పద్మ అన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'ది గాడ్ మదర్ థెరిస్సా స్వచ్ఛంద సంస్థ' సంయుక్త ఆధ్వర్యంలో కళాశాలలో ఎయిడ్స్, టీబీ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ నేడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న వ్యాధుల్లో ఎయిడ్స్, టీబీ ఒకటన్నారు. టీబీ ఒక అంటువ్యాధి అని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా టీబీ కంట్రోల్ సొసైటీ కోఆర్డినేటర్ జే సోమయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ టీ రాజు, వైస్ ప్రిన్సిపాల్ బిందుశ్రీ, అకాడమిక్ కోఆర్డినేటర్ శేఖర్, ఇంద్రాణి, రమేశ్, సురేందర్, రాజు పాల్గొన్నారు.